# భగవద్గీత

కమలాకరం పోస్ట్‌కోసం చూసి విసుగెత్తి యింట్లోకివెళ్లాడు ఇంట్లోఅందరూ సుస్తీ బడ్డారు. రోజుకివందరూపాయల మందులు కొనిపిస్తున్నాడు వైద్యుడు. దుబాయ్‌లో జాబ్‌కి ఇంటర్వ్యూకి వెళ్లి వస్తే జాబ్ వచ్చినట్టు లెటర్ రాలేదుగానీ దాయాది మేన ల్లుడు ఖరగ్‌పూర్ ఇంజనీరింగ్‌లో సీటొచ్చింది. ఫీజులు చెల్లిం చాలి డబ్బుకావాలని డిమాండ్‌చేస్తూ వచ్చాడు. డబ్బు పోయిం ది యింటిలో చాలా ఖర్చులున్నాయి లేదు అంటే వినడు అక్క అడగమన్నది, నువ్విస్తావని నమ్మబలికింది. అంటాడు. నవ్వు వచ్చింది కమలాకరానికి. బ్లాక్‌మెయిల్ చెయ్యమన్నదా? అన్నాడు వాడినివదిలించుకునేప్పటికి వాళ్ళ నాన్న దాయాది చెల్లెలు కూతురు జిగురులాగా అంటుకున్నది ఆ అమ్మాయి మెంటల్లీ రిటార్టెడ్. మంచి జాబ్ వదిలేసి పనికిమాలినదైంది. సింపతీ చూపించేప్పటికి ప్రమాదించింది. 'నువ్వు పెళ్ళాడు తానని మాటిస్తే, ఉద్యోగం వదిలేస్తిని ఇపుడు మాట తప్పితే రెంటికీ చెడ్డ రేవడిగానూ' అలా అంటూ విరగబడి నవ్వి, చేయి పట్టుకు లాగింది. యెవరింటిలో ఉన్నా పట్టుకున్నది. నర్సింగ్ హోమ్ నడుపుతున్న ఫ్రెండ్‌ని పట్టుకొని అడ్మిట్‌చేసి డబ్బు కట్టి వచ్చాడు కమలాకరం. ఊళ్లో యెలక్షన్ హడావుడీ. ముఠాలు యేర్పడ్డాయి. ఇళ్లు ముట్టిస్తున్నారని వదంతులు పుట్టాయి. ఇళ్ళమీద నీళ్లు పోయిస్తున్నారు. తాతగారిల్లు ముట్టించారు. నిముషాలమీద ఫైరింజను తెప్పించి యిళ్లు ఆర్పించి పక్క యిళ్ళు అంటుకోకుండ జాగ్రత్తలు తీసుకున్నారు ఫ్రెండ్సూ, కమలాకరం. ఈ హడావుడిలో తల్లి అపస్మారక స్థితిలో వుండగా ఆమె వంటిమీద నగలు లాగేశారెవరో. పోలీసులకి రిపోర్టిచ్చి

వచ్చేటికి చివరి తమ్ముడు మాయమైనాడు. టపాకాయలు కట్టాలని మందుగుండు సామానుతెచ్చి పొళ్ళలో కలిపి చిచ్చుబుడ్లు ముత్యాల మతాబాలు కాకరపూవొత్తులు కడుతున్నాడు. పక్కింటబ్బాయి సాయం చేస్తానని వచ్చి, కొన్ని యెత్తుకుపోయాడు. వాడిని పట్టాలని తమ్ముడువెళ్లాడు. యెటుపోయినారో తెలియదు బీబీలో కనిపించారన్నారు. స్నేహితుడి కారు తీసుకొని వూరంతాగాలించాడు కమలాకరం యెలాగయితేనేం యిద్దర్నీ పట్టి తెచ్చాడు. "మూడొందల రూపాయల సామానెత్తుకపోతే వూరుకోనా నేను చాతగాని వాడినా, లాకప్‌లో పెట్టించా పెదవని. నా సంగతి తెలియదు వాడికి పోలీసుల్లో నాఫ్రెండ్సున్నారు యేమనుకున్నాడో! అని కళ్లు పెద్దవిచేశాడు తమ్ముడు. "నువే వాడికి బాగా డబ్బుసప్లయిచేసి ముద్దుచేసి, అలివిగాకుండా మీరబెట్టావు చదువులో తెలివిగలవాడని మెచ్చేవ్వటికలా తయారయ్యాడు, పొగరు, తల బిరుసు, అని తిట్టసాగాడుతండ్రి. ఆయన్ని శాంతపఱచి, తమ్ముడి ఉద్రేకం తగ్గించేప్పటికి వారంబట్టింది. చెల్లికి ఫిట్సువస్తున్నాయని బావమరిది దింపిపోయాడు. ఫిట్సు కావవి, తిండి తగ్గిపోయి పనియెక్కువయింది. కాన్పులు దగ్గరయినవి. నువ్వు వేసెక్టమీ గానీ, బర్త్ కంట్రోల్ ఆపరేషన్‌గానీ చేయించుకో. నేను ఖర్చులుపెట్టుకుంటానంటే బావమరిది యింతెత్తున యెగిరిపడ్డాడు. బావ వురిమాడు. 'ఇంకానయం బైరాగులలో కలవమనలేదు" అని విసురుగా వెళ్లిపోయాడు. నెలలు గడుస్తున్నాయి. మేనమామ సీతారామయ్య వచ్చాడు ఓదార్పుగానే మాట్లాడాడు. 'కమలాకరం! ఇంత మజ్జిడుగావున్నా యెంత క్రైసిస్ వచ్చిన నీ మొహాన నవ్వు చెఱగదురా? నాకో చిన్నసాయం చేసిపెట్టు, దేవుడూ మెచ్చి నీ కోరిక తీరుస్తారు

యేంలేదు, నాకుమారరత్నం గిరిజలనుద్ధరిస్తాననివెళ్లి నక్సల్‌తో నేస్తంకట్టాడు. ప్రిచ్ఛన్నుడయ్యాడు అంతమటుకు మెచ్చాను కాని, గిరిజనులమ్మాయికి ప్రెగ్నెన్సీ వచ్చిందిట. వీడు పరారైనాడు, వాడిని చంపుతామని నూకాలమ్మ దగ్గర ప్రతిజ్ఞ చేశారుట గిరిజనులు నా తలకింద కొరివి పెట్టాల్సింది మీబావేరా కమలాకరం, పెద్దవాడినయినా, కాళ్లవాపూ, గుండెజబ్బు, అని శోకించాడు యాస్యాం జాగర్తి సంయామీ, అందరూ నిద్రిబోతున్నప్పుడు యోగి మేల్కొని ఉంటాడు అన్నాడు గీతాకారుడు. చూస్తామామయ్య! యెడవ్వోకు. బావమంచిపేరుతెచ్చుకుంటున్నాడని జెలసీవల్ల నిందవేసివుంటారు. నేతెస్తాగా అని వోదార్చాడు కమలాకరం. ఇంటి సంగతులు వోకొల్కివచ్చినై తల్లినగలూ దొరికినై దొడ్డోబావిలోమూట గట్టిపడెసి పారిపోయినారు తిసినవాళ్ళు, పూడిక తీయించాలని మనుషుల్ని తెచ్చాడు కమలాకరం. నగలమూట బైటికొచ్చింది. తల్లిసంతోషించింది మేనబావ ఫ్రెండ్సుని పట్టుకోగలిగాడు కమాలాకరం, వాళ్లతిండీ బట్టా సంగతి నెత్తినేసుకున్నాడు, మీబావకాదండీ దాని మొగుడూ, ఆరంజోతికివాళ్లనాన్న పెళ్లిచేశాడు, అదేచూపించిందితనలవ్వర్ని వాళ్ళుసింపథైజ్ చేస్తూ నవ్వుతూచెప్పారు. మీరుడేంజర్‌కివెరవను అంటే మీనాగరాజు యెక్కడున్నదీ చెపుతాము, మీరుతెచ్చుకోండి అన్నారు. డేంజరనేదిలేదు. ప్రపంచం తీరు తెన్నులు తెలుస్తాయి. అన్నాడు కమలాకరం. వాళ్ల సాయంతోనే మృత్యువుకివెరవక బావనుతెచ్చి మామయ్యకిచ్చాడు. గడ్డాలూ మీసాలూ పెరిగి, చిక్కిశల్యమైన కొడుకును చూసి మామయ్య కౌగలించుకుని నవ్వూయేడుపూకలిపాడు. కొన్నాళ్ళు వాడినట్లాగే వుండనిమ్మన్నారు మామయ్యా,

పాలేరు అని చెప్పమన్నారు ఆనిరక్షణ పద్ధతి నేర్పాడు కమలాకరం, దేవుడున్నాడురా కమలా! నువే! రక్షించావు_అంటుండగా కమలాకరం బావవచ్చాడు తల్లి పిల్లాడినీ తీసకెళ్తానన్నాడు కమలాకరం దగ్గరుంటే బర్త్ కంట్రోల్ ఆపరేషన్‌కు రెడీ అన్నాడు,

పత్రికతిరగేస్తూ ఆలోచనలకు అడ్డుకట్టలేస్తున్నాడు కమలాకరం పోస్ట్! అని కేకవినబడింది తేచివెళ్లి అందుకున్నాడు పోస్టింగ్ వచ్చేసింది దుబాయ్ వెళ్లాలి కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన గీతచదివి అర్థం చెబుతున్నాడు శాస్త్రి, వాళ్లనాన్న వింటున్నాడు కొత్తగుడ్డలు కుట్టించుకుంటావా? దోవలోకి డబ్బుకావాలా అన్నదితల్లి యేమక్కర్లా ఇలాగేవెళ్తా అన్నాడు కమలాకరం

((((•))))